# భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

**కోదాడ రూరల్. ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** పోయింది అధికారం మాత్రమే తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే అని కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం గుడిబండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతంకోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిలుగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు కోదాడ నియోజకవర్గం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని పిలిపునిచ్చారు. ఈ సభకు హజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసొల్లా గుండెల్లో రైళ్లు పరుగేత్తాలి వచ్చె అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేస్తూ ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం,భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని ఆయన పిలుపునిస్తూ,చలో వరంగల్ బిఆర్ఎస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి,శెట్టి సురేష్, ముత్తవరపు రమేష్, శ్రీకాంత్, బ్రహ్మం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, అప్పా రావు, వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలా అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

**ఛలో వరంగల్ బి ఆర్ ఎస్ పోస్టర్ ఆవిష్కరణ...**

**చిలుకూరు :** వరంగల్లులో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభ పోస్టర్ ను మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైం దని విమర్శించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవంకు మండలం నుండి భారీగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జానార్ధన్, గ్రామ శాఖ కార్యదర్శి అల్లి ఉపేందర్, మైనారిటీ మండల అధ్య క్షుడు షేక్ పాషా, అమరగాని కాశయ్య, మాదారపు శ్రీ నివాస్, అమరగాని లింగరాజు, సురగాని సైదులు, సిద్దెల పిచ్చయ్య, షాకీర్, దొడ్డా శ్రీను, ఉడుం కోటేశ్వరరావు, చేపూరి సైదులు, బెల్లంకొండ యాలాద్రి, కొండా శ్రీను; బండి కాశయ్య, నర్సయ్య. తిపపయ్య తదితరులు పాల్గొన్నారు.



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సభ్యులు

**మునగాల :** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు, గురువారం మునగాల మండల కేంద్రంలో గ్రామ సంఘ బంధం ఆధ్వర్యంలో సన్నధాన్యం సేకరణ కేంద్రం మరియు మండల పరిధిలోని మొద్దుల చెరువు స్టేజి వద్ద మహిళా సమాఖ్య (ఐకెపి) ఆధ్వర్యంలో దొడ్డు ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మకం చేసి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓ లు రమ్య తేజ, భవాని, నాగు, గంధం సైదులు, వేనేపల్లి వీరబాబు, కొమ్ము ఈదరావ్, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

**కోదాడ :** సూర్యాపేట లో న్యాయవాది కిషోర్ పై జరిగిన దాడిని కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మరలా ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, పాలేటి నాగేశ్వరరావు, అక్కిరాజు యశ్వంత్, షేక్ కరిముల్లా, హుస్సేన్, ధనలక్ష్మి, మురళి, నయీమ్, అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

# సిరిపురంలో పోలీస్ ప్రజా భరోసా



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ

**నడిగూడెం, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** సిరిపురంలో డిఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సిరిపురంకు శాంతి యుత గ్రామంగా పేరు రావాలని యువత భవిష్యత్తు ఉన్నత స్థాయికి ఎదగాలి చదువు విలువను గుర్తించి మంచిగా చదువుకోవాలి. చెడును ఆదిలోనే అంతమొందించాలని అభివృద్ధిలో ఆదర్శంగా ఉండాలి. అలవాటుగా నేరాలకు పలడితే కఠిన చర్యలు ఉంటాయి. ప్రజలకు చట్టాల గురించి వివరించడం శాంతి యుత సమాజం కోసం గ్రామం కోసం పోలీసు ప్రజా భరోసా కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి పోలీసులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో, క్షేణిక అందంకోసం తప్పులు, నేరాలు చేస్తే జీవితకాలం జైలు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది అన్నారు. తగాదాల గొడవలు ఉంటే చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. పోలీస్ స్టేషన్‌కు, పోలీసు అధికారులను ఆశ్రయించి చటాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. సాంకేతిక పెరిగినది మూఢనమ్మకాలకు పోయి సొంత బిడ్డను బలి ఇచ్చిన విషయమై మోతే మండలానికి చెందిన మహిళకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది అన్నారు. సిరిపురం గ్రామం పోలీస్ రికార్డ్ లో సమస్యాత్మక గ్రామంగా పేరుగాంచినది ఈ పేరు మారాలి గ్రామంలో పరిస్థితులు మారాలి, యువత ఆదర్శంగా ఉంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలి, అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిర్లక్ష్యంగా వాహనాలు తొలడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. జాగ్రత్తగా ఉండాలి చట్టానికి లోబడి ఉండాలి, సమస్యలు వస్తే సామరస్యంగా పరిష్కరించుకోవాలి, పోలీసులను, అధికారులను ఆశ్రయించాలి, చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. కార్యక్రమంలో మునగాల సి ఐ శ్రీ రామకృష్ణ రెడ్డి . నడిగూడెం ఎస్ ఐ అజయ్ కుమార్ మరియు తన సిబ్బంది. చలపతి ,బిక్షపతి, సతీష్, వెంకటేశ్వర్లు, గ్రామ యువత, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చేర్పించాలని విస్తృత ప్రచారం



బడిబాట ప్రచారంలో ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు

**గుండాల, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ) :** మండల పరిధిలోని అనంతరం గ్రామంలో గురువారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పునర్వసు, రజిని కుమారిల సారధ్యంలో బడి బాట కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ర్యాలీ తీస్తూ విస్తృత ప్రచారం ద్వారా ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను అందిస్తున్న సౌకర్యాల గూ ర్చి తెలియ జేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం వేణు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జహేదా, అంగన్వాడీ టీచర్లు రేణుక, స్వప్న, ఆయా నాం చారమ్మ, ఆశా కార్యకర్తలు నజ్మా, సరిత, మహిళా సంఘ సభ్యులు, పాఠశాల స్వీపర్ రమేష్, ఎండీఎం వర్కర్ ప్రమీల, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**ముందస్తు బడిబాట ప్రారంభం.**

**నడిగూడెం :** సూర్యాపేట జిల్లా,నడిగూడెం మండలం సిరిపురం ప్రాథమిక పాఠశాల 1 స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను బోధిస్తామని ,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీరా సాహెబ్, నర్స య్య, ఓంకారయ్య, తదితరులు పాల్గొన్నారు.



నగిగూడెంలో...

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : గోవింద్

**నడిగూడెం :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించి గ్రామా ల్లో పార్టీ పట్టిష్టకు కృషి చేయాలని శ్రీరంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ దాస్ గోవిందు కోరారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి , స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మా వతి రెడ్డి, సహాయ సహకారాలతో , రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని గ్రామాల్లో గెలిపించాలని ఆయన కోరారు. దేశం, రాష్ట్రము, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు.


## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎస్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు అభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-ఏప్రిల్-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942514323 | బట్టు రవి |
| 2 | జూబ్లీహిల్స్ | 103942514072 | జొన్నలగడ్డ కొండల్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



## ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Aadhar Housing Finance Ltd

కార్పొరేట్ కార్యాలయం: 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.
ఖమ్మం శాఖ: ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇం.నెం. 5-1-525, మాక్ కాంప్లెక్స్, 3వ అంతస్తు, వైరా రోడ్డు, హవేలి రెస్టారెంట్ ఎదుట, ఖమ్మం- 507001, (తెలంగాణ) ఎ.ఓ: దీపక్ జి, సంప్రదించవలసిన నెం. 9246117475

**ప్రైవేట్ ఒప్పందం ద్వారా SARFAESI ACT 2002 యొక్క నిబంధనల క్రింద అమ్మకం కొరకు ఆస్తి**

దిగువ ఇవ్వబడిన ఆస్తులు ("హామీగల ఆస్తి") యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI ACT 2002) యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది. హామీగల బకాయిలు రాబట్టుట కొరకు SARFAESI ACT క్రింద పైన పేర్కొన్న హామీగల ఆస్తిపై ఆసక్తిగల వ్యక్తుల నుండి అమ్మకం ప్రతిపాదనను అధీకృత అధికారి స్వీకరించారు. ఇప్పుడు, అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 నిబంధనలలో ప్రైవేట్ ఒప్పందం ద్వారా పైన తెలిపిన సదరు ఆస్తి అమ్మకం కొరకు ఇందుమూలముగా ప్రకటిస్తున్నారు. ఖాతా యొక్క వివరాలు దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత / సహరుణగ్రహీత పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | రిజర్వు ధర (ఆర్‌పి) | మొత్తం చెల్లించ వలసిన బకాయి | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|---|---|
| 1. | (లోన్ కోడ్:24810000134 ఖమ్మం శాఖ) శ్యాం సోమపంగు (రుణగ్రహీత) కల్పన బొల్లెపంగు (సహ రుణగ్రహీత) | 09-09-2024 ₹ 9,49,252.00 | ₹ 7,50,000.00 (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | 25-03-2025 ₹ 11,74,337.00 | 2-62, వెల్లటూరు గ్రామం, మేళ్ళచెరువు రెవెన్యూ గ్రామం, బ్లాక్ నెం.02, మేళ్ళచెరువు సూర్యాపేట 508246, తెలంగాణ **సరిహద్దులు: తూర్పు:** జిపి బజారు, **పడమర:** ఇతరుల ఖాళీ స్థలం, **ఉత్తరం:** కె.ఆశీర్వాదం యొక్క ఇల్లు, **దక్షిణం:** కె.ఆశీర్వాదం యొక్క స్థలం. |

అధీకృత అధికారి 'ఎక్కడ ఎలా ఉన్నది అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అందులో ఏది ఉంటే అది' ప్రాతిపదికన హామీగల ఆస్తి అమ్మకం కొరకు వేలం నిర్వహించబడును. సదరు ఆస్తిపై పెండింగ్‌లో ఉన్న ఏవేని బకాయిల కొరకు ఎహెచ్ఎఫ్ఎల్ వారు బాధ్యత వహించరు. దీనికి సంబంధించి ఏ కారణం చూపకుండానే ప్రతిపాదన అంగీకరించుట లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి హక్కు కలిగి ఉన్నారు మరియు అమ్మకం హామీగల రుణదాత నిర్ధారణకు లోబడి ఉంటుంది. ప్రతిపాదిత కొనుగోలుదారుని యొక్క ఆఫరు అంగీకరించిన మీదట అతను / ఆమె వెంటనే బయానా సొమ్ము ధరావతు సర్దుబాటుతో సహా అంగీకరించిన ధర యొక్క 25 శాతాన్ని జమచేయవలసి ఉన్నది మరియు మిగిలిన మొత్తం హామీగల రుణదాతచే ఆఫరు అంగీకరించిన తేదీ నుండి 15 (పదిహేను) రోజులలోపు కొనుగోలుదారు చెల్లించాలి. ప్రతిపాదిత కొనుగోలుదారు నిర్దేశించిన సమయంలోపు అతను /ఆమె మిగిలిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైన ఎడల ఇప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడును మరియు దాని ప్రకారం ఆస్తి తిరిగి విక్రయించబడును. యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), సహరుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు) ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన/ఛార్జ్ చేయబడిన పైన పేర్కొన్న స్థిరాస్తికి సంబంధించి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్ఎఫ్ఎల్) హామీగల రుణదాత యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనతకు సంబంధించి 'ఎక్కడ ఎలా ఉన్నది అలా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అందులో ఏది ఉంటే అది' ప్రాతిపదికన విక్రయించబడును మరియు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌నకు బాకీఉన్న మొత్తం వేలం అమ్మకం తేదీకి ముందు పూర్తిగా చెల్లించిన వేలం నిలిపివేయబడునని SARFAESI ACT 2002 క్రింద ఇది 15 రోజుల అమ్మకపు నోటీసుగా కూడా ఉండగలదు.

వేలం కొరకు నిర్ణయించిన తేది 03-05-2025

ప్రదేశం : ఖమ్మం
తేది : 18-04-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్